నతిరిగి, దీపం ఆర్పివేసి మంచమీద మేనువా ల్చింది అనలే అల్లరిఘటం యిఖ చేసేదేముంది అచీకటింట్లో ! కనుక యిఖముందు వ్రాయబోయే కథలకుయిక ఉపోద్ఘాతంగా భావించి యిం తటితో విరమిస్తా ! మునిమాణిక్యం వారికిక్ష మాపణములతో॥ శలవు !!!

---

# దుఃఖమయ వైవాహిక జీవితం

జనస్వామి కోదండ రామశాస్త్రి.

ఆనాటి సాయంకాలము నాలుగుగంటలకు కొంచెము తీరికచేసుకుని కృష్ణానదిఒడ్డుకు షికా రుకెళుతున్నా. శర్మ తలవంచుకుని ఏదో విచా రిస్తూ పైనుంచి వస్తున్నాడు. శర్మ ముఖంలోని కళాకాంతులు తగ్గినాయి. వాడినేత్రములు దీనం గావున్నాయి. శర్మకసలు విచారమంటేనే తెల కాయనొప్పి. విచారించవలసొచ్చినా విచారించ డు. వాడిపెదవులమీద యెప్పుడూ నవ్వు తాం డవిస్తూవుంటుంది. మాఫ్రెండ్సు (గ్రూ)ప్‌లో కల్లా వాడే వట్టి జోలావాడు. వాడు ఎప్పుడూ నవ్వుతూండడమే గాకుండా, ఎదుటనున్న వాళ్ళ నికూడా నవ్వేటట్లు మాటలుచెప్పుతాడు. అ ల్లాంటి సరదాపురుషుడగు శర్మ ముఖవర్చస్సు ఆనాడు చూసేసరికి నాకు ఆశ్చర్యము కలిగింది. వాడు విచారించవలసిన కారణాలు వున్నాయని తెల్సినప్పటికీ, అల్లాంటి అల్లిబొల్లి కారణాలకు ఆట్టే విచారించేవాడు గాదనుకున్నాను. శర్మా, నేనూ ఎదురయ్యాము. "హలో ! గుడ్ యీవి నిగ్" అన్నాను వికతాళిగా. దానికి వాడిదగ్గఱ నుంచి జవాబేమీ రాలేదు. ఎప్పుడు అల్లామా ట్లాడినా, నవ్వుతూ గంటసేపు ఖా ఖా ఖా నీ కొట్టే శర్మగాడ్ని పవిత్రమైన విచారము పీక్కు తింటోందా అని నిదానముగా "ఏరా! యివ్వా ళ్ళ యిలావున్నావ్ ! మీ ముసలి తల్లిదండ్రుల్లో ఎవరైనా పరలోకయాత్ర సాగించారా యేం?" అన్నాను.

"ఛా ! లేదురా. ఈఅవస్థలకుతోడు, ఆపని కూడా జరిగితే, యీవిశాల విశ్వంలో 'తిన్నా వా? తినలేదా ?' అని కనుక్కునేవాళ్లుగూడా వుండరు. ఆముసలి తల్లి యింతవండీ, వేళకింత నా మొహాన పడవేస్తున్నారు కాబట్టి, యింత మాత్రముగానైనా నీకంటికి కనబడగలిగినాను. లేకపోతే నామరణవార్త నీవు యివాలో నే వినేవాడివి..." యిహ మాట్లాడలేక పోయాడు. కంఠము రుద్ధమైంది. నేత్రములంబడి నీటికణము లు జల జల మని రాలాయి. వాడి విచారానికి కారణాలు, వాడి మాటల్నిబట్టి తెలుసుకున్నాను నా జేబుగుడ్డతో, వాడిబుగ్గలమీదుగా ప్రవహి స్తూన్న కన్నీటిధారలను తుడిచివేస్తూ "కొం చెముసేపు అల్లాకృష్ణానదివేపుకు వెళ్ళవద్దాంరా. నీమనస్సుకు కొంచెమైనా శాంతి కలుగుతుంది. ఇప్పుడు బాన్‌లో ఏమిదాచిపెట్టావ్ "

610

...లుక చప్పరిస్తూ. "నేను ఆదిగాదు
... కాపురము విచ్ఛిన్నమైనదంటే
...లదని మొకటే స్పష్టపడుతుం
...లు కలువకపోతేనే యిట్టి ఆందోళన
...వరాలన్నీ సంభవిస్తాయి. మనస్సులు
...పతులకొయొక్క దుఃఖం వర్ణనాతీతం.
...కలవకపోతే, వివాహమనే ధర్మబద్ధ
...దుగదా; అంతకంటె బ్రహ్మాండమైన
... గూడా లక్ష్యంజేయదు. అవన్నీ
...తునా తునకలైపోవాల్సిందే!" అ
...కారణాలన్నిటినీ నాచేత రిపీట్ చే
... తెలుసుకుంటే గుండె బద్దలౌ
...కే వివాహము పెద్దలు శుభకరమైన
...తో గావించిననూ, అమిత దుఃఖ
పరిణమించింది. ఆమె భర్తని ఆనం
...శక్తి లేకపోలేదు. కాని యేమిలాభం?
ఆనందపరచడానికి ఆశక్తివాలకు నాఆశ
...లకు, ఆమె ఆశయములు సంపూర్ణమైన
...లు. నా ఆశయములు సౌత్‌పోల్ ని
...). ఆమె ఆశయములు నార్తుపోలుని
...వి. దానికి ఆమె అజ్ఞానమే అనిమాత్ర
...గా చెప్పొచ్చు. కాని, పాపము! కల్లా
...ఎరగని అమాయకురాలు..." అన్నాడు.
... నోటినుంచే వస్తోందిగా ఆమాట.
... కలిగేటట్లు చేయాలి. నీవు రసికుడవు.
... నీవు ఒక అమాయిక పడుచుని వశం
...లేవూ! జ్ఞానము లేనిదిగదా అని అల్లా
...చి పూరుకుంటే, ఆమె ఏంకావాలి?
...మెనాకు వశంకాకపోవడం అనేదిగూడా
లేదు. ఆమెను వశపర్చుకుందాం అని నేను ప్రయత్నించకముందే, నాహృదయం ఆమెహృదయాన్ని ఆకర్షించింది. కాని ఆమెహృదయం నాహృదయాన్ని ఆకర్షించలేదు. ఆమె పసి హృదయం నావిశాలహృదయాన్ని ఆకర్షించలేకపోయింది"

"నీవు కథకుడివి. రమ్యమైన కథను వ్రాసి పాఠకులని ఆనందపరచి జనులచే మెప్పు పొందుతూంటావు నీరచనా విధానమునుబట్టి యింత మంది ప్రజలను ఆనందపరచేనీవు ఆమెను ఎలాగు లేకపోనావ్? ఆమె హృదయాన్ని, నీహృదయానికి తగినట్టువుండేటట్లు రిపేర్ చేయలేవూ?

"అబ్బా! నీకేక చెప్పలేనురా. నేను ఆమెను ఆనందపర్చగలిగాను. ఆమెనన్ను ఆనందపర్చలేకపోయింది అని ఇందాకటినుంచి నోరెత్తి మొరుకుతూవున్న, మళ్ళీమళ్ళీ ఆప్రశ్నే వేసి నన్ను విసిగిస్తూనావు ఆమె మూఢహృదయాన్ని, ఆమె అమాయకపు హృదయాన్ని, నాహృదయానికి తగినట్లు మార్చేశక్తి నాలో లేదు. ఇహ, ఆమె హృదయం ఎంతమూఢమో, ఎంతఅమాయకమో నీవేగ్రహించుకో నేనిచ్చిన ఆనందం అనుభవించడమేగాని, ఆమెమాత్రమునాకు ఆనందని వ్వలేదు మదనుడుగూడా ఆమెదగ్గరకు అంతగా వెళ్ళడు ఆమెమీద ప్రయోగిస్తే తనబాణముల విలువగూడా పోతుందని భయంగాబోలు! లేక పోతే మదనుడ్ని జయించేటంత ఇంద్రియనిగ్రహం ఆమెలోవున్నదో! ఏకారణంవల్లనో గాని, నవ యౌవనలకుండు సహజగుణాలేవి ఆమెలో లేవు శృంగారమంటే ఏమిటో ఆమెకు తెలీదు. ఆమె వ్రాసే ప్రతిబాబులో సూ... క్తి మార్గలు స్ఫురిస్తవిగాని, శృంగారమార్గము ఒ

క్కటే వుండతు...".

"ఆమెవ్రాసినజాబు లేవైనా యివ్వాను నీదగ్గరవున్నవా" అన్నాను. శర్మ ఒకజాబు తన చొక్కా జేబులోనుంచి తీసియిచ్చేడు, అందులో యిలా వ్రాసివుంది.

"ప్రాణేశా?

నేను పది దినములక్రింద వ్రాసినజాబు మీకు చేరినదనే దలచెదను. ఆజాబుకు జవాబువచ్చునని యీపదిదినములనుండియూ గంపెడాసతో యెదురుచూచు చుంటిని. మీనుండి జాబు రానందున నిరాశాపూరితనై, మరల వ్రాయుచుంటిని. నాయెడ మీ హృదయంలో కరుణను గలుగ చేయడము లేదా? భారతస్త్రీకి భర్తసేవయే మోక్షదాయకము గదా? భిన్నతనంవల్ల ఇదివరలో నేను తప్పుల నాచరించిననూ, క్షమించి నన్ను దరిజేర్చుకోమని ప్రార్థించుచుంటిని గదా! అనేక అనాధజీవితములను చిత్రించు మీకు! యీ అనాధజీవితము మీకు కాన్పించుటలేదా? మీహృదయానికి నొప్పి గలిగించిన నేను ఎంత దుర్మార్గురాలను? మీకు సంతోషము యివ్వలేని యీనా జీవితము వ్యర్థము. ఇహా, నేను జీవించి యిమ్మల్ని లోకంలో ఘోష పెట్టించడముకంటె. ఏమహానదిలోనో నాశరీరాన్ని వదిలేస్తాను. ఇంకోభార్యతోనైనా, మీరు సౌఖ్యం అనుభవించడమే నాకుపరమసంతోషం.

ఇట్లు,

"మీధర్మపత్ని."

ఆజాబు పూర్తిగా చదివిన తరు
శేఖ్! నీవు, భార్యా, భర్తలకు
సంబంధమంటే యేమిటో నీ
అమ్మాయి రచనా విధానం ఎంతజ
వుందో జూడు. నీహృదయానికి మాత్ర
లేశ జాలికలుగజేయలేక పోతోంది.
చదివిన తరువాత నాకు నీమీద
హ్యము పుడుతోంది. ఆమెను నీవు
ననూ, నీ ఆనందాన్ని, నీసౌఖ్యాన్ని
ది. వానికొరకు తన ప్రాణాన్నిగూడ
స్తానంటోంది. ఇదంతా యేమిటి?
ప్రేమఅంటే యింతా ఏమిటోఅని
హా పడుతున్నావు. ఇవా, నీకు ఆనంద
లేదంటావా? నీహృదయంల్లో బ్రహ్మ
శక్తివున్నది. ఆశక్తిని ఆమె యెల్లాతృప్తి
లదు? నీభాషా, నీ వేషమూ ఆమెకెల్లా
తాయి? నీదగ్గర వుంటూవుంటే క్రమ
అలవడుతూంటాయి. ఇకత పతిభక్తిగల
నీవు గనుక పరిత్యజించావు. యూరో
డీకలాగ స్వేచ్ఛగా వుండాలని గాదు
లేది? అల్లావుంటే యెన్నికష్టాలున్నాయో
తెలుసునా?......" అన్నాను. శర్మతల
గా వూపి, నాలిక చప్పరించి "లాభంలేదు
యీసమస్యని స్లేవ్ చేయాడం చాలాక
టౌను కెళ్దాము పద. పొద్దూకుతోంది
న్నాడు. నేనూ, శర్మ, టౌనుకు మరలాం.